## నామినేటెడ్ పదవిరేసులో జనసేన రాము

**- పాములపాడు మండలంలో యువనాయకునిగా గుర్తింపు**



**పాములపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత ్వం అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పదవుల కోసం ఆశావహులు ఎదురుచుస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలంలో జనసేన పార్టీలో యువ నాయకునిగా గుర్తింపు పొందిన ఉన్నత విద్యావంతుడు, అందరి మన్ననలు పొందిన యువనాయకుడు లింగాల గ్రామానికి చెందిన జనసేన రాము నామినేటెడ్ పదవిరేసులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికే జనసేన పార్టీ పెద్దలు జనసేన రాము గురించి ఆరాతీసినట్లు వినికిడి. ఉన్నత విద్యను అభ్యసించి మారుమూల గ్రామంలో జన్మించిన జనసేన రాము మండలంలోని అన్ని గ్రామాల్లో జనసైనికులను సమాయత్తం చేసి సార్వతి త్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ విజయానికి తనవంతు కృషిచేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషిచేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో చెలిమిల్ల ఎంపిటిసి అభ్యర్థిగా జనసేన నుంచి బరిలో నిలిచారు. ఆ సమయంలో జనసేన అదిష్టానం నిర్ణయం మేరకు బరిలోనుంచి తప్పుకొని ఎంపిటిసి అభ్యర్థి ఏకగ్రీవానికి మద్దతు ఇచ్చారు. యువనాయకుడిగా గ్రామాల్లో తన అనుచరవర్గాన్ని బలోపేతం చేసుకుంటూ జనసేన పార్టీ బలోపేతానికి తనదైన శైలీలో ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తు ప్రతి కార్యక్రమం విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే జనసేన రాము గురించి పార్టీ అధిష్టానం కూడ సమగ్ర సమాచారాన్ని సేకరించినట్లు తెలుసో్తంది. జనసేన పార్టీ అధిష్టానం వద్ద జనసేన రాముకు అత్యంత సన్నిహితులు కూడ నామినేటెడ్ పదవి ఇవ్వాలని పట్టుపడుతున్నట్లు సమాచారం. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన యువనాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాలని అదిష్టానం యోచిస్తున్నట్లు వినికిడి. రాష్ట్ర, జిల్లాస్థాయిలో కీలకమైన పదవి జనసేన రామును వరించే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఒక ఉన్నత విద్యావంతునికి, పార్టీ కోసం శ్రమించిన జనసేన రాముకు నామినేటెడ్ పదవి వరించాలని జనసైనికులు కోరుతున్నారు. జనసేనలో పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకుడికి తగిన గుర్తింపు ఇచ్చి నామినేటెడ్ పదవి అప్పగిస్తే క్షేత్రస్థాయిలో జనసైనికులకు ఒక నమ్మకం, భరోసా కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా జనసేన యువనాయకుడు రామును నామినేటెడ్ పదవవి వరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలుసో్తంది. కాగ అదిష్టాం ఎంతవరకు న్యాయం చేస్తుందో వేచిచూడాల్సిందే మరి.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..!

**:- బెల్డోన్‌లో రూ.10లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ**
**:- బెల్డోన గ్రామ సర్పంచ్ కరివేముల సావిత్రి**



**చిప్పగిరి,అక్టోబరు 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బెల్డోన గ్రామంలో రూ.10లక్షల నిధుల సిసిరోడ్డుకు శనివారం భూమిపూజ నిర్వహించారు. బెల్డోన సర్పంచ్ కరివేముల సావిత్రి ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాసులు,సచివాలయ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో పల్లెపండుగ ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సిసిరోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు,మాజీ సర్పంచ్ భీమలింగప్ప,కరివేముల గోవిందు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆద్వర్యంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పల్లె పండుగతో పల్లెలకు అధికారులు వచ్చి ఉపాధి నిధులతో సిసిరోడ్ల నిర్మాణాలు చేపట్టడం భావితరాల భవిష్యత్తుకు పునాది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి నాయక్, గ్రామస్తులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పల్లెపండుగ వారోత్సవాలు- ఎంపిడిఓ

**జూపాడుబంగ్లా, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా జూపాడుబంగ్లా మండలంలో శనివారం నాటితో పల్లెపండుగ వారోత్సవాలు ముగిసాయని ఎంపిడిఓ గోపిక ృష్ణ తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ జూపాడుబంగ్లా మండలంలోని ఆయా గ్రామాలలో 36 పనులకు గాను రూ.2.25 కోట్లు మంజూరైయా న్నారు. తాటిపాడుకు రూ30లక్షలు, జూపాడుబంగ్లాకు రూ70 లక్షలు, పారుమంచాలకు రూ.లక్షలు, మండ్లెంకు రూ.67.50లక్షలు, తూడిచెర్లకు రూ.40.50 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో 36 పనులకు సంబందించి అందరి సహకారంతో సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. పనుల కేటాయింపు, వెండర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. 2025 సంవత్సరం జనవరి నెలాఖరులోపల పనులు పూర్తిచేయాల్సింది ఉందన్నారు. పనులు పూరైన వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు.

## గూడూరులో మణికంఠ వైన్ షాప్‌ను తొలగించాలని వినతి



**గూడూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీలో ప్రజలు నివాసముండే ప్రదేశంలో ఏర్పాటు చేసిన మణికంఠ వైన్ షాప్‌ను తొలగించాలని కోరుతూ శనివారం నగర పంచాయతీ కమీషనర్ నాగరాజుకు పాలక వర్గం సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్నలు మాట్లాడుతూ నిత్యం మహిళలు తిరిగే ప్రదేశంలో వైన్ షాప్‌ను నిర్వహించడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కమిషనర్ దృష్టికి తెచ్చారు. అంతే గాక ఈ షాప్ పక్కనే గ్రహ నివాసాలు కూడా ఉన్నాయని ఇటువంటి ప్రదేశంలో మందు షాప్‌ను నిర్వహిస్తే ఇక్కడ గొడవలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. ఈ విషయంపై పరిశీలించి ఇక్కడున్న వైన్ షాప్‌ను తక్షణమే తొలగించాలని వారు కమీషనర్‌ను కొరారు. ఈ విషయంపై స ్పందించిన కమీషనర్ నాగరాజు ప్రజలకు ఇబ్బందులు కల్గించే వైన్ షాప్‌ను తొలగించేందుకు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరిస్తానని పాలక వర్గం సభ్యులకు హామీచ్చారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-టిడిపి బిసిసెల్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ పి విజయకుమార్**



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు, కార్యకర్తల శ్రేయస్సుకోసం ఈనెల 26వ తేది నుంచి మొదలయ్యే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా టిడిపి బిసిసెల్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ పాలకవీటి విజయకుమార్ పిలుపునిచ్చారు. సభ్యత్వ రుసుం ఎప్పటిలాగే రూ.100లు మరియు శాశ్వత సభ్యత్వ రుసుం లక్షరూపాయలు. సభ్యత్వ రుసుం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సురెన్స్ రెండు లక్షల రూపాయల నుండి రూ.5 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. చనిపోయిన కార్యకర్తలకు మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా 30వ మహాసభలను విజయవంతం చేయాలి

**- ఎన్‌డీయే ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్‌బాషా డిమాండ్**



**ఆదోనిలీగల్, అక్టోబర్19, ప్రభాతవార్త;** ఏఐఎస్ఎఫ్ జిల్లా 30వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్‌బాషా తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 30వ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 12, 13వ తేదీల్లో ఆదోని పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. విద్యపై ప్రయివేటీకరణ, విద్యా కార్పొరేటీకరణ, విద్యాకాషాయికరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు పిలుపునిచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి ఈరేష్, పట్టణ నాయకులు శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, జీవన్, మోహన్, సావిత్రి, పూజ, వాణి, వైశాలి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## కాటికాపరులను ఉద్యోగులుగా గుర్తించాలి

**కాటికాపరుల సంఘం డిమాండ్**



**కౌతాళంరూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త;** మండలంలో శ్మశానంలో గుంతలు తీసే వారు బేగారులు ఆర్థికంగా, విద్య, వైద్యంలో వెనుకబడ్డారని, వారిని వృత్తిదారులుగా గుర్తించి, నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని కాటికాపరుల సంఘం మండలాధ్యక్షుడు, కార్యదర్శులు చిన్నమారయ్య, తాయప్ప, వీరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శవానికి సంబంధించిన యజమానులు ఏది ఇచ్చినా దాన్ని తీసుకుని తృప్తి పడాల్సిందేనని, కొన్ని గ్రామాల్లో అయితే శ్మశానాల్లో ఒకే గుంతలో పూడ్చడం, పాత శాలను తీయడం ఇలాంటివి కూడా చేయడం వల్ల కొంతమంది అనారోగ్యంపాలై చనిపోతున్న ఘటనలు కూడా ఉన్నాయన్నారు. కావునా ప్రభుత్వం కాటి కాపరులకు ప్రమాదబీమా, ఉచిత ఆరోగ్యబీమా కల్పించాలన్నారు. అందరికీ రెండు జతలబట్టలు, బూట్లు, సాక్స్, చేతి తొడుగులు ఇవ్వాలన్నారు. కాటికాపర్లు అందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటి కాపరుల సంఘం నాయకులు జయరామ్, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చిన్నగౌరమ్మ పండుగ

**హొళగుంద, అక్టోబర్19, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన హొళగుందలోని శ్రీ పెట్టెబసవేశ్వరస్వామి ఆలయంలో భోగేశ్వరస్వామి దేవాలయంలో చిన్న గౌరమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మహిళలు, చిన్నారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆకుపూజ, కుంకుమార్చన, మంగళహారతులు, విశేష పూజలు నిర్వహించి పిండివంటను నైవేద్యంగా సమర్పించి కలశాలు, చక్రాలు హారతులను వెలిగించి తమ తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. అలాగే మండల పరిధిలోని వందవాగిలి, గజ్జెహళ్లి, కోగిలతోట, ముద్దటమావి, సమతగేరి, సులువాయి, నెరనికి, ఎల్లార్తి, హెబ్బటం, ఇంగల్‌దహాల్, మార్లమడికి తదితర గ్రామాల్లో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ పండుగను ప్రత్యేకంగా మహిళలు, చిన్నారులు గ్రామాల్లో నిర్వహిస్తారన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో బసవేశ్వరుని చిత్రపటం ఏర్పాటు చేయాలి

**:- టిడిపి పార్టీ వీరశైవ లింగాయత్ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాదాడ కౌశిక్ కుమార్**



**తుగ్గలి,అక్టోబరు 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మహానీయుడు విశ్వగురు మహాత్మ బసవేశ్వరుని చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని టిడిపి పార్టీ వీరశైవ లింగాయత్ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాదాడ కౌశిక్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుని వచనాలను ఆగవతం చేసుకుంటే జీవితంలో చక్కటి మార్పు వస్తుందన్నారు. బసవేశ్వరుడు 12వ శతాబ్దపులోనే ప్రజలను సన్మార్గంలో నడిపేందుకు ప్రయత్నించారని గుర్తు చేశారు. బసవేశ్వరుడి బోధనలతో లింగాయత్ సాంప్రదాయాన్ని స్థాపించిన బసవేశ్వరునికి రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బసవేశ్వరుడి చిత్రపటాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రతి మండలంలో ప్రధాన కూడలి యందు బసవేశ్వరుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ప్రతి ఏటా బసవ జయంతిని సెలవుదినంగా ప్రకటించి బసవ జయంతి వేడుకలను కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. దీంతో ఆంధ్ర రాష్ట్రంలో కూడా బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## హిందూ సమాజంలో అంటరానితనానికి తావులేదు...

**కర్నూలు విద్య, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



హిందూ సమాజంలో అంటరానితనానికి తావులేదని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సామాజిక సమరసత న్యూఢిల్లీ ప్రముఖ్ దేవ్ జి రావత్ అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం భరతమాత మందిరం వెనక నాగిరెడ్డి కాలనీలో జరిగిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సమావేశాల్లో ప్రముఖ్ దేవ్ జి రావత్ మాట్లాడుతూ హిందూ సమాజంలో అంటరాని తనానికి తావులేదని 200 సంవత ్సరాలు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ వారు భారతదేశ ఏకత్వాన్ని, సంఘటితత్వాన్ని నాశనం చేయడం కోసం హిందూ సమాజంలో చీలికలు తేవడం కోసం దళితులను అంటరానివారిగా చిత్రించి సమాజం నుండి విడగొట్టిందని దురాచారాన్ని ఇప్పుడు హిందూ సమాజం వెలివేసిందని చాల వరకు ఈ అంటరానితనం రూపుమాపబడిందని కానీ ఇంకా గ్రామస్థాయిలో ఈఅసాంఘీక దురాచారం ఉందని దానిని పూర్తిగా రూపుమాపడం విశ్వహిందూ పరిష్‌త్ కార్యకర్తల కర్తవ్యమని హితవు పలికారు. అన్నికులాలు ఎటువంటి తారతమ్యం లేకుండా సంఘటితం అవుతాయో అప్పుడే హిందూ సమాజం బలపడుతుందని తెలిపారు. కార్య క్రమానికి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి సభాధ్యక్షత వహించారు. విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత ్యం జీ, విధి ప్రముఖ్ సూర్యప్రకాష్, కాకర్ల రాముడు, ప్రాణేష్, కోశాధికారి సందడి మహేశ్వర్, గూడా సుబ్రమణ్యం, గౌరి, అర్చక పురోహిత ప్రముఖ్ శివశంకర్, మహేష్, ప్రతాప్‌రెడ్డి, సోమా సుబ్బారావు, రాంమూర్తి, రవి, బ్రహ్మానందరెడ్డి, 16 జిల్లాల కార్యదర్శులు, సహాకార్యదర్శులు పాల్గొన్నారు.

## హంతకుడుని కఠినంగా శిక్షించాలని శిరీషా భంధువులు ధర్నా



**నందికొట్కూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో గొల్ల శిరీషాను ఆమె మామ కురుమన్న ధారుణంగా హాత్య చేశాడని అతనిని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని మృతిరాలి భంధువులు నందికొట్కూరు పోలీసు స్టేషన్ ముందు కె.జి.రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో కొంత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం ధర్నా చేస్తున్న వారితో చర్చించి తప్పని సరిగా అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చూస్తామని సర్ది చెప్పడంతో వారు శాంతించారు. మండ్లెం నాయకులు కూడ పోలీసు అధికారులతో సంఘటనపై మాట్లాడి మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని తెలిపారు.

## 25న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**నందికొట్కూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25న స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత తెలిపారు. శనివారం జాబ్‌మేళా ఫ్లైయెర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జాబ్ మేళాలో మూడు కంపెనీలు క్రెడిట్ అసెస్ గ్రామీణ లిమిటెడ్, నవభారత్ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లిప్‌కార్ట్ కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ ఫీజి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, దీనికి సంభంధించిన వివరాల కొరకు 9154830286,6300324076 నెంబర్లకు సంప్రదించాలని వారు తెలిపారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టితోనే సాధ్యం..

**:- కుందనగుర్తిలో రూ.20లక్షల సిసిరోడ్లకు భూమిపూజ**
**:- కుందనగుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం**

**చిప్పగిరి,అక్టోబరు 19,ప్రభాతవార్త :** మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కుందనగుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల ఆదేశాల మేరకు పల్లెపండుగ కార్యక్రమం చిప్పగిరి మండలం కుందనగుర్తి గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ పురుషోత్తం ఆద్వర్యంలో కుందనగుర్తి గ్రామానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ గ్రాంట్ కింద పనులకు భూమిపూజ చేశారు. ముట్లూరు శ్రీరాములు ఇంటి నుంచి కురువ రామచంద్ర ఇంటి వరకు సిసిరోడ్లు మరియు డ్రైనేజీలకు రూ.10లక్షలు,ఆంజనేయస్వామి దేవాలయం నుంచి మఠం వరకు రూ.10లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజీలకు భూమిపూజ నిర్వహించారు. అలాగే గోకులం షెడ్లుకు కూడా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శులు రామాంజ నేయులు, నాయక్,ఉపాధి హామీ ఏపిఓ జుబేర్ అహ్మద్,గ్రామ పెద్దలు,కొండ ఆంజనేయులు,కొండ రామగోవిందు,శావాల వెంకటపతి,కందిబేళ్ల కిష్టప్ప,కొండ రామాంజనేయులు, కురువ నాగరాజు,హోండా హేమాంజనేయులు,పెద్దపుల్లన్న,నెట్టప్ప,గ్రామపెద్దలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీలకు మేలు చేకూరేలా మరో పథకం..!

**:- టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి,గుంతకల్ అబ్జర్వర్ గడ్డా ఫకృద్దీన్**
**ఆదోని,అక్టోబరు 19,ప్రభాతవార్త**



టిడిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎంతో మేలు చేకూరేలా చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం ప్రవేశపెట్టిందని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి,గుంతకల్ అబ్జర్వర్ గడ్డా ఫకృద్దీన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం ద్వారా ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఎంతో మేలు చూకూరేలా ఉర్దూ మాద్యమ పాఠశాలలో ఉర్దూ భాష ఉపాధ్యాయులను, వాలంటీర్లను అందుబాటులోకి తీసుకొస్తుందని, ఈ మేరకు మదర్సాల్లో విద్యా వాలంటీర్ల నియామక పథకానికి చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకంగా పేరు పెట్టారన్నారు. ఇప్పటికే వీరి నియామకానికి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ఆమోదం తెలియజేశారన్నారు. రాష్ట ్రవ్యాప్తంగా 185మదర్సాలు ఉండగా ఒక్కో మదర్సాలో ముగ్గురు చొప్పున 555మంది విద్యావాలంటీర్ల నియామకానికి ప్రతిపాదనలు సిద్దమయ్యాయన్నారు. చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం అమలు కోసం ఏడాదికి రూ.13కోట్లు వ్యయం కానున్నట్లు అధికారులు అంచనా వేశారని దీనికి ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రావాల్సి ఉందన్నారు. కేంద్రప్రభుత్వం గతేడాది నూతన విద్యావిధానం అమలులో దక్షిణాది రాష్ట్రాల్లో ఉర్దూ భాషను ప్రోత్సహించేందుకు అనుమతినిచ్చిందని ఈ మేరకు ప్రతి తరగతిలో కనీసం 15మంది విద్యార్థులు ఉండి ఉర్దూ మాద్యమం చదివే స్కూళ్లలో గౌరవ వేతనం కింద ఉర్దూ భాషా ఉపాధ్యాయుల నియామకానికి కేంద్రం నిధులు కేటాయిస్తుందన్నారు. ఒక్కో ఉపాధ్యాయుడికి రూ.30వేలు గౌరవ వేతనం కింద చెల్లించేలా రూ.10కోట్లను కేంద్రం విడుదల చేసిందని రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే అధికారులు నియామక ప్రక్రియను మొదలుపెట్టనున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం నుండి ముస్లింలకు న్యాయం జరుగుతాదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం.. మా నిత్య ప్రశాంతత జీవితానికి సోపానం..!

**చిప్పగిరి,అక్టోబరు 19,ప్రభాతవార్త**




పోలీస్ అమరవీరుల త్యాగం మన నిత్య ప్రశాంతత జీవితానికి సోపానమని చిప్పగిరి పోలీసులు యశ్వంత్,భాస్కర్‌లు పేర్కొన్నారు. శనివారం చిప్పగిరిలో అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యానర్‌ను చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పోలీసు అమరవీరులు చేసిన త్యాగ పుణ్యమే మన అందరి జీవితాల ప్రశాంతతకు సోపానాలని కొనియాడారు. దేశ ప్రశాంతత కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి అక్టోబరు 21న సంస్మరణ దినోత్సవ సభను ఏర్పాటు చేసి స్మరించుకోవడం సంతోషదాయకమన్నారు. దేశ భద్రతతో పాటు గ్రామాల్లో ప్రశాంత జీవితం స్వేచ్ఛ కలిగి జీవించాలంటే పోలీసుల కృషి మరువలేనిదన్నారు. నిత్యం కనురెప్పవలె అందరిని కాపాడి రక్షణ కలిగించే పోలీసులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి పోలీసులు పాల్గొన్నారు.

## ఈఈఎంటి మెరిట్ పరీక్షకు రిజిస్ట్రేషన్

**వెలుగోడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఈఈఎంటి మెరిట్ పరీక్షకు రిజిస్ట్రేషన్ ఎడ్యుకేషన్ ఎఫి ఫనీ సంస్థ రాష్ట్రస్థాయిలో ఈఈ మెరిట్ పరీక్ష నిర్వహిస్తోందని నంద్యాల బాధ్యులు జి వెంకటసుబ్బయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలుగోడులో రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. 7 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు దీనికి అర్హులు అన్నారు. నవంబర్ 14వ తేది లోపు మీ పాఠశాలల హెచ్‌ఎంల వద్ద లేదా అసక్తి గల ఉపాధ్యాయుల వద్ద అందరు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని సూచించారు. ఈపరీక్ష రిజిస్ట్రేషన్లకు ఎలాంటి రుసుం లేదు. రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థాయిలలో నగదు బహుమతి అందించబడును.

## నందిపాడులో పల్లెపండుగ కార్యక్రమం



**కొలిమిగుండ్ల, అక్టోబర్19, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని నందిపాడు, రామకృష్ణాపురం, బి ఉప్పలూరు, ఎర్రగుడి గ్రామాల్లో శనివారం పల్లెపండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు మరియు గ్రామాల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒక్కొక్క గ్రామానికి రూ.10లక్షల చొప్పున నాలుగు గ్రామాలకు కలిపి రూ.40లక్షలు నిధులు మంజూరు కావడంతో ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించినట్లు ఎంపిడివో ప్రసాదరెడ్డి తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధియే టిడిపి ధ్యేయం.!



**దేవనకొండ,అక్టోబరు 19,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధియే టిడిపి ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామంలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సిసిరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చెయ్యడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజుగౌడ్,విఆర్ఓ సుంకన్న,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళీ, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్ పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామ సమస్యల పరిష్కారం

**నందికొట్కూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎం.పి.డి.ఓ. సుబ్రమణ్యం శర్మ, సర్పంచ్ మాధవరం సుశీలమ్మ తెలిపారు.శనివారం పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా దామగట్లలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ రంగనాయక్, ఏపిఓ అలివేలమ్మ, పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు వేల్పుల ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చెప్పింది ఒకటి.. చేసేది మరొకటి..!

**- మా గ్రామాన్ని చులకనగా చూడకండి**

**మిడుతూరు, అక్టోబర్19, ప్రభాతవార్త;**

మాదొక చిన్న గ్రామం, సాగు పొలం కూడా తక్కువే, మిగిలిన పొలమంత రాళ్లతో కూడిన గట్టు ప్రాంతం. ఇక్కడే తాము పొలాలు సాగుచేసుకోవాలి, పశువులకు జీవాలకు మేత దొరికేది ఇక్కడే. ఇలాంటి చోట ఉన్న అతి తక్కువ పొలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు పనులు మొదలుపెట్టడం అన్యాయమంటూ పైపాలెం గ్రామ ప్రజలు తమగోడును వెళ్లబోసుకుంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పైపాలెం పరిసర ప్రాంతాల్లో ఈ గ్రామానికి సంబంధించిన కొంత పొలం సోలార్‌కు కేటాయించారని, ఆ పొలాన్ని పరిశీలించడానికి అప్పటి జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి, ఆర్డీఓ దాసు, స్థానిక రెవెన్యూ అధికారులు గట్టు ప్రాంతానికి చేరుకున్నారు. అయితే అప్పటి సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి, పైపాలెం గ్రామ సర్పంచ్ మద్రి రామచంద్రుడు, జగన్‌మోహన్‌రెడ్డి, సీపీఎం జిల్లా స్థాయి నాయకులు నాగేశ్వరరావులు జేసీతోపాటు వచ్చిన అధికారులను అడ్డుకొని తమ సమస్యలను వారు దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అయితే జేసీ స్పందిస్తూ ఈ ప్రాంతంలోని కొంత పొలం సోలార్ నిర్మాణానికి కేటాయించడం జరిగిందన్నారు. అయితే మీ అభ్యంతరాలను కూడా పరిగణలోకి



తీసుకుంటామని భవిష్యత్‌లో సోలార్‌కు సంబంధించిన పనులు మొదలు పెట్టేటప్పుడు పైపాలెం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం సేకరించి గ్రామస్తుల ఆమోదంతో సోలార్ పనులు మొదలుపెడతామని మీ అభిప్రాయాలు సేకరించాకే ఇక్కడ పనులు మొదలు పెట్టడం జరుగుతుందని జేసీ హామీ ఇచ్చారు. దీంతో అప్పట్లో పరిస్థితి సద్దుమణిగింది. కాగా అధికారులు చెప్పేది ఒకటి, చేసేది ఒకటిలా ఇటీవల పైపాలెం గ్రామ పరిదిలో సోలార్ నిర్మాణానికై పనులు మొదలుపెట్టడంతో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ పర్యటించిన జేసీ ఇచ్చిన హామీని పట్టించుకోకుండా, మా గ్రామ ప్రజలను సంప్రదించకుండా పనులు మొదలుపెట్టడం పద్ధతి కాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తహసీల్దార్ శ్రీనివాసులు గ్రామానికి వెళ్లి సోలార్ పొలాలు కేటాయించడం జరిగిందని, సంబంధిత కాపీ తమ వద్ద ఉందని గ్రామస్తులకు తెలిపారు. అయితే ఈ విషయంపై గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో పైపాలెం గ్రామ సమీపంలోని నాగలూటి గ్రామానికి మజారా గ్రామంలో ఉండేదని, అయితే 1978 సంవత్సరంలో గ్రామాన్ని పంచాయతీ గ్రామంగా ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా కర్నూలు గెజిట్ ద్వారా రెవెన్యూ కూడా విడిగా ఏర్పాటు చేశారన్నారు. గ్రామ పరిధిలోని 177 సర్వేనంబర్‌ల నుంచి 314 సర్వేనంబర్‌ల వరకు పొలాలు పైపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నాయని ప్రజలు అంటున్నారు. మా గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా దౌర్జన్యంగా మా పొలాలను సోలార్ కంపెనీకి కేటాయించడం పద్ధతి కాదని, వెంటనే రద్దు చేయాలని మద్రి రామేశ్వరుడు, ఇనాయతుల్లా, శేఖర్‌నాయుడులతో పాటు సర్పంచ్ రామచంద్రుడు, గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతి పత్రం డీటీ కిషోర్‌కుమార్‌రెడ్డికి సమర్పించారు. మా గ్రామం చిన్నదని చులకనగా చూడకండి, మా సమస్యలను అర్థం చేసుకుని మాకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# యువతిపై.. యువకుడు వేధింపులు..!

**- మనస్తాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య..?**

**- నగరూరులో విషాదం**

**ఆస్పరి, అక్టోబరు 19,ప్రభాతవార్త**

యువతిపై యువకుడు నన్ను ప్రేమిస్తావా లేదా అని వేధింపులకు గురి చేయడంతో యువతి మనస్తాపానికి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆస్పరి మండలం నగరూరు గ్రామంలో చోటు చేసుకుంది. సిఐ మస్తాన్‌వలి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఇంటర్ చదువుతున్న విద్యార్థిని అశ్విని దసరా సెలవుల కోసం సొంత గ్రామమైన నగరూరుకు వచ్చింది. సెలవులు ముగించుకుని వెళ్లేలోపు కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. గత కొన్ని రోజులుగా అశ్విని చుట్టూ సన్నీ అనే యువకుడు నన్ను ప్రేమించాలని వెంట తిరిగేవాడు విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు పలుమార్లు మందలించారు. అయినప్పటికీ అబ్బాయి మానుకోలేదు. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లగా యువతి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో సన్నీ ఇంట్లోకి వెళ్లి నన్ను ప్రేమిస్తావా లేదా..లేకపోతే ఊరిలో ఎలా తిరుగుతావు చూస్తాను అని బెదిరించాడు. విషయం తెలుసుకున్న కొందరు ఇంటి బయట గడి పెట్టి అమ్మాయి బంధువులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకుని అబ్బాయిపై దాడి చేసే ప్రయత్నంలో తప్పించుకుని పారిపోయాడు. తల్లిదండ్రులు



పొలం నుంచి వచ్చేసరికి యువతి పురుగుల మందు తాగి నోటి నుండి నలుగు రావడంతో ఆ యువతిని తల్లిదండ్రులు ఏం జరిగిందని అడుగగా సన్నీ ఇంటికి వచ్చినన్ను ప్రేమిస్తావా..లేదా..చంపుతానని వేధింపులకు గురి చేశాడని తెలిపింది. వెంటనే ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మా అమ్మాయిని సన్నీ అనే యువకుడు చంపాడని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దసరా సెలవులు నిమిత్తం స్వగ్రామానికి వచ్చింది. మృతిచెందిన అశ్విని తండ్రి పిచ్చిగుంట్ల వీరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సన్నీ అనే యువకునిపై క్రైం.నం.158/2024 సెక్షన్ 108 బిఎన్‌ఎస్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ మస్తాన్‌వలి శనివారం విలేకర్లకు తెలిపారు. విచారణ చేసి అమ్మాయి తల్లిదండ్రులకు న్యాయం చేస్తామన్నారు.

# విద్యార్థులు జాగ్రత్తగా నడుచుకోవాలి

**: ఎమ్మెల్సీ మధుసూదన్**



**ఆదోని,అక్టోబరు 19,ప్రభాతవార్త**

విద్యార్థులు జాగ్రత్తగా నడుచుకోవాలని ఎమ్మెల్సీ మధుసూదన్, డిఎస్పీ సోమన్నలు అన్నారు. ది మ్యూమెంట్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారి ఆద్వర్యంలో భారతదేశంలో ఏకకాలంలో 15రాష్ట్రాల్లో 100కుపైగా ప్రదేశాల్లో మానవ అక్రమ రవాణా(హ్యూమన్ ట్రాఫికింగ్)మీద జరిగిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఫెయిత్ హోమ్ ఫర్ చిల్డ్రన్ మరియు ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సంయుక్త ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, డిఎస్పీ సోమన్నలు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై ఎమ్మిగనూరు సర్కిల్ వరకు సాగి అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రజలను చైతన్య వంతులను చేసే స్లోగన్స్ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు 8మంది అపహరణకు గురవుతున్నారని వారిలో అమ్మాయిలు మరియు మహిళల సంఖ్య 90శాతం ఉందన్నారు. కావున విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెయిత్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ డేనియల్ ప్రేమ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ బాలస్వామి, ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్, ఉమాదేవి, వెంకట్రామిరెడ్డి, ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ గోవిందు, లెఫ్టినెంట్ ఈరమ్మ, ఎల్‌జిపి సభ్యులు ప్రేమ్‌కుమార్, మనోజ్, సలోమి, అనితా, ఉష, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిసిరోడ్ల నిర్మాణానికి ఎంఎల్ఏ భూమిపూజ



**52-బసాపురం(మంత్రాలయం), అక్టోబర్ 19,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 52-బసాపురం, రాంపురం, కాచాపురం, ఖగ్గల్లు తదితర గ్రామాల్లో నూతన సిసిరోడ్ల నిర్మాణానికి ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి శనివారం భూమిపూజ చేశారు. పల్లెప ండుగ కార్యక్రమంలో భాగంగా 52-బసాపురం రూ.10 లక్షలు, కాచాపురం రూ.10 లక్షలు, రాంపురం రూ.10 లక్షలు, ఖగ్గలు ,, రూ.5 లక్షలు మొత్తం రూ.35 లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సిసిరోడ్ల నిర్మాణంలో కా ంట్రాక్టర్ నాణ్యత పాటించాలని కోరారు. రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, బాపురెడ్డి, బసాపురం సర్పంచ్ రాఘవరెడ్డి, శ్రీనివాసులు, ఎంపిడిఓ శోభారాణి, పిఆర్ఏఈ మల్లయ్య, ఏపిఓతిమ్మారెడ్డి, ఈసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక పన్నులు చెల్లించండి

**- అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**



**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

నగరపాలకకు చెల్లించాల్సిన పన్నులు వెంటనే చెల్లించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్ జి వి కృష్ణ కోరారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరాభివృద్ధికి పన్నులు ఎంతో కీలకమని ప్రజలు దీనిని గ్రహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సెలవు రోజైన ఆదివారం కూడ పన్ను వసూలు కే ంద్రాలు తెరిచే ఉంటాయని ప్రజలు తమ ఆస్తి నీటి పన్నులు, బకాయిలు చెలి ంచాలని అదనపు కమిషనర్ కోరారు.

# మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్

**వెల్దుర్తి, అక్టోబర్19,ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి పరిసర ప్రాంతాల్లోని మైనింగ్ ప్రదేశాన్ని శనివారం అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. ఆమె భూగర్భ గనుల వాఖ డిడి రవిచంద్‌తో కలిసి ఆ ప్రాంతంలో జరుగుతున్న మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలించి మైనింగ్ నిర్వహిస్తున్న వారికి తగు సూచనలు చేశారు. మైనింగ్‌కు సంబంధించిన రికార్డులను ఆమె చూశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ డిడి, మైనింగ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# బాలుర హాస్టల్‌లో సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**- 2011 స్థాపించినప్పటికి ఇప్పటి వరకు సొంత బిల్డింగ్‌లేక అద్దె భవనంలోనే నిర్వహణ**

**- నెలకు రూ.34వేలు అద్దె చెల్లిస్తున్నప్పటికి సరైన సదుపాయాలు లేవు**



**ఆలూరు రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త:**

ఆలూరులో అరికెర రోడ్డులో ఉండే బీసీ మేనేజ్‌మెంట్ బాలుర హాస్టల్‌లో దాదాపుగా ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ మేనేజ్‌మెంట్ హాస్టల్‌లో చదువుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం ఒక్కొక్కరికి మెస్ చార్జీలు నెలకు రూ.1600లు చెల్లిస్తున్న సరైన వసతులులేక ఇరుకు గదుల్లోనే చదువుకోవాల్సి వస్తుంది. అలాగే రాత్రి సమయంలో పడుకోవడానికి ప్లేస్‌లేక డైనింగ్‌హాల్‌లో పడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొంత మంది విద్యార్థులు వాపోతున్నారు. అదికాక సరైన భోజనాలు, టిఫిన్లు అందడంలేదని మరియు రాత్రిపూట కరెంట్‌పోతే కనీసం ఇన్వర్టర్ కూడా ఏర్పాటు చేయలేదని విద్యార్థులు వాపోతున్నారు. బిల్డింగ్ నిర్మించి దాదాపుగా 20ఏళ్లు అవుతుండడంతో పై పెచ్చులూడుతున్న వాటికి మరమ్మతులు చేయించడంలో బిల్డింగ్ యజమాని నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. 90 మంది విద్యార్థులకు మంచి నీటిని తాగేందుకు 2వేల లీటర్ల సింటెక్ ట్యాంక్‌ను మాత్రమే ఏర్పాటు చేశారని దానిలో నీరు అయిపోయిన వెంటనే బోరు వాటర్ తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తాగునీటిని ఫిల్టర్ చేసే సదుపాయం కూడా ఏర్పాటు చేయలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అలాగే 90 మంది విద్యార్థులకు కలిసి మూడు బాత్‌రూమ్‌లు ఉన్నాయని, అదే విధంగా టాయిలెట్లకు బయటకు వెళ్లాల్సి వస్తుందని, ఆరుబయటనే స్నానం చేయాల్సి వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో బహిర్భూమికి వెళ్లాల్సివ స్తే పొలాల్లోకి వెళ్లాల్సి వస్తుందని ఈ సమయంలో విషపురుగులు కాటుకు గురయ్యే ప్రమాదం ఉందని విద్యార్థులు అంటున్నారు. అలాగే హాస్టల్ పక్కనే ఓనర్ కోళ్లఫారమ్ ఏర్పాటు చేయడంతో దాని ద్వారా దుర్వాసన వస్తుందని దీంతో చాలా మంది విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని విద్యార్థులు తెలువుతున్నారు. అలాగే చిన్నపాటి వర్షం కురిసినా కూడా హాస్టల్ భవనం కారుతుందని అంతేకాకుండా పక్కనే ఉన్న కోళ్లఫారమ్ నుండి విపరీతమైన దుర్వాసన వస్తుందని విద్యార్థులు అంటున్నారు. ఇదే విషయం వార్డెన్ సంపత్ కుమార్‌ను వివరణ కోరగా హాస్టల్ భవన యజమానికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని అలాగే కోళ్లఫారమ్ తొలగించాలని పదే పదే చెప్పినప్పటికి కూడా పట్టించుకోవడంలేదని తెలిపారు. అదే విధంగా జిల్లా ఉన్నతాధికారులకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలిపామని సొంత భవనం నిర్మించాలని తెలియజేశామని వార్డెన్ తెలియజేశారు. సొంత భవనం కోసం ప్రభుత్వ స్థలం ఉంటే తెలియజేయాలని జిల్లా ఉన్నతాధికారులు తెలిపినట్లు వార్డెన్ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించి సరైన సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.





# టిడిపితోనే గ్రామాల అభివృద్ధి

**- నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య**



**పాములపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** టిడిపి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. శనివారం పల్లె పండుగ కార్య క్రమంలో భాగంగా మండలంలోని ఎర్రగూడూరు, భానుముక్కల గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే జయసూర్య భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీల అభివృద్ధికి నిధులు పుష్కలంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పల్లెలను అభివృద్ధి పథకంలో నడిపంచే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబే అని స్పష్టం చేశారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో నిరుపేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీఓ చంద్రశేఖర్, టిడిపి నాయకులు సురేంద్రనాధ్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, జనసేన రాము, సర్పంచ్ మంగమ్మ బాయి, ఎంపిటిసి దుర్గాబాయి, టిడిపి నాయకులు హరినాధరెడ్డి, శివశంకరస్వామి, వెంకటేశ్వర్‌రావు, హాఫీజ్, బిజెపి నాయకులు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 16 యేళ్లకు స్వగ్రామానికి చేరిన వ్యక్తి

**- లేదనుకున్న కొడుకు తిరిగిరావడంతో ఆనందసాగరంలో తల్లి,సోదరుడు..**

**వెల్దుర్తి, అక్టోబర్19,ప్రభాతవార్త :** ఏమైపోయాడో, ఎక్కడున్నాడో అని ఇంట్లోంచి వెళ్లిపోయిన చిన్నకుమారుడి కోసం ఎదురుచూసిన తల్లి శుక్రవారం శుభవార్త విన్నది. మండలంలోని అల్లుగుండు గ్రామంలో సద్గురమ్మ, బండపల్లి ఎర్రన్నల చిన్నకుమారుడు హరిజన పసుల సుందర్‌రాజు గత 16 సంవత్సరాల కిందట ఇంట్లో చెప్పకుండా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ హైదరాబాద్‌కు చేరుకున్నాడు. అప్పటినుంచి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు చాలాచోట్ల వెతికి వెతికి వేసారి తమ కుమారుడు ఏమయ్యాడో అని ఆవేదన చెందుతూ ఆ కుటుంబసభ్యులు జీవనం సాగించారు. కుటుంబ పెద్ద బండ్లపల్లి ఎర్రన్న సైతం మరణించాడు. ఇక సద్గురమ్మ చిన్నకుమారుడి బెంగ, భర్త మరణంతో దిగాలు చెందుతూ పెద్ద కుమారుడు సురేష్, కోడలు, మనుమడు, మనుమరాలితో ఆ మాతృమూర్తి కాలం వెళ్లదీస్తుంది. ఆ భగవంతుని లీలనో ఏమో తల్లి, సోదరుడు కలలోకి వచ్చి స్వగ్రామానికి రమ్మని చెప్పినట్లుగా సుందర్‌రాజుకు అనిపించడంతో స్వగ్రామమైన అల్లుగుండుకు చేరుకున్నాడు. కుటుంబసభ్యులతో పాటు బంధువులను గుర్తు పట్టేందుకు చాలా సమయం తీసుకునా ్నడు. హైదరాబాద్‌లో బతికే క్రమంలో ఓ అమ్మాయిని వివాహం చేసుకోగా వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె పుట్టినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌కు అంటే ఇంట్లో వాళ్లు పంపరని చెప్పకుండా వెళ్లినట్లు తెలిసింది. లేదనుకున్న కొడుకు తిరిగిరావడంతో తల్లి, సోదరుడు ఆనంద సాగరంలో మునిగిపోయారు.



# యాంటి ర్యాగింగ్‌పై మెడికల్ కళాశాల నందు అవగాహన సదస్సు



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

యాంటి ర్యాగింగ్‌పై కర్నూలు మెడికల్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి, జిల్లా ఎస్పీ బిందు మాదవ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కు సంబంధించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్ మనోహరు, సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కే చిట్టి నరసమ్మలు పాల్గొని యాంటి ర్యాగింగ్‌పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించి శిక్షాపరమైన నిబంధనలు మరియు రా ్యగింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై భారతీయ శిక్షాస్మృతిలో సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమాన లేదా రెండు విధించబడతాయన్నారు. ఈకార్యక్రమంలో లెక్చరర్లు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో పోటీలకు శ్రీ పద్మావతి హైస్కూలు విద్యార్థులు ఎంపిక

**ఆత్మకూరు, అక్టోబర్19,ప్రభాతవార్త:**

ఖోఖో పోటీలలో శ్రీ పద్మావతి హైస్కూలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్శించదగ విషయమని పాఠశాల డైరెక్టర్ పి.ఆశా తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి 9వతరగతి చదువుతున్న చందన, గాయత్రి, దినేశ్వర్‌సింగ్‌లను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలులోని డిఎస్ఏ స్టేడియం నందు జరిగిన ఖోఖో పోటీలలో ఉమ్మడి జిల్లాలు అయిన కర్నూలు, నంద్యాల జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారని, వారితో శ్రీ పద్మావతి హైస్కూలు ముగ్గురు విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైయారని తెలిపారు. గత నెలలో ఎన్.హారిక జాతీయస్థాయికి ఎంపికైయ్యారని గుర్తు చేశారు. విద్యార్థులు క్రీడలో రాణించి తమ తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. ఖోఖో క్రీడలో ఎంపిక పట్ల హర్శం వ్యక్తం చేస్తూ శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు మహెబుబ్‌బాషను ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి, సురేష్‌లు అభినందించారు.

# విష్ణువర్ధన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య మద్యం షాపుల వివాదం కొనసాగుతుంది. కోడుమూరు నియోజకవర్గం గార్గేయపురం పరిధిలో మద్యం షాపు 21 తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజుకు టెండర్ ద్వారా వచ్చింది. దీంతో ఆయన వెంకాయపల్లె వద్ద గురువారం షాపును ప్రారంభిచారు. స్థానికుల ఫిర్యాదుతో కొంత మంది వ్యక్తులు మద్యం షాపును శుక్రవారం బంద్ చేయించారు. దీని వెనుక కోడుమూరు టిడిపి ఇంచార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారని నాగరాజు మీడియా సమావేశంలో చెప్పడాన్ని విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు ఖండిచారు. కోడుమూరులో తెలుగుదేశం పార్టీకి గెలుపుకు ఎంతో కృషిచేసిన నాయకుడిపై అసత్యప్రచారాలు మానుకోవాలని వారు సూచించారు. రైతులకు సంబంధించిన సొసైటి భవనంలో మద్యం షాపు ఎలా నడుపుతారని విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరుడు తాండ్రపాడు సర్పంచ్ జయన్న ప్రశ్నించారు. విష్ణువర్ధన్‌రెడ్డి బలపడుతున్నారనే ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. విష్ణువర్ధన్‌రెడ్డిపై విమర్శలు చేసిన వారిపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొళాయిల కొరకు గుంతలు తవ్వారు.. వదిలేశారు



**వెలుగోడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

వెలుగోడు పట్టణం నందు కళాశాల బైపాస్‌రోడ్డు ఓల్డ్ బస్టాండ్ అరుగుల నుండి అయ్యపురెడ్డి నగర్, వెంకటేశ్వర ఆలయం వరకు మంచినీటి కొళాయిల కొరకు గుంతలు త్రవ్వి అలాగే వదిలేశారు. అవి అటు గ్రామ పంచాయితీవారు కానీ, కొళాయి కొరకు తవ్వుకున్న వారు కానీ గుంతలను పూడ్చివేయకుండా అలాగే వదిలివేయడం జరిగింది. సమస్యను పరిష్కరించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి ఎస్‌డిపిఐ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, ఎస్‌డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ నాయకులు ఉశేన్‌బాషా, ఫకృద్దీన్, సయ్యద్ షఫీ, మునీర్‌లు వినతిపత్రం అందజేశారు.

# ప్రజలకు సేవలు చేయడమే లక్ష్యం

**ప్యాపిలి అక్టోబరు19 ప్రభాతవార్త:**

ప్రజలకు సేవలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రియ సిమెంట్ ఫ్యాక్టరీ సిజిఎం మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచర్ల గ్రామసమీపంలోని ప్రియ సిమెంటు ఫ్యాక్టరీ ఆవరణంలో శనివారం ప్రజ్ఞప్రియ పౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కంపెనీ తరుపున నిత్యం సమీప గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలను చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా ఫ్యాక్టరీ యజమాన్యం ఆద్వర్యంలో గ్రామాలలో పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. భవిష్యత్తులో కూడ విద్య, వైద్య, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రకటించారు. ఉచిత మెగా వైద్యశిబిరానికి రాచర్ల, బూరుగుల, సీతమ్మతాండ, కౌలుపల్లె, వంకా మెట్టపల్లి, నేరేడుచర్ల, కొమ్మెమర్రి, మునిమడుగు గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్‌రెడ్డి, మెడికల్ సర్వీస్ హెడ్ డిజిఎం ఆనంద్, భాస్కర్, ప్రొపరేటర్ టి.కోటేశ్వరరావు, యశోద డాక్టరు మానసరెడ్డి, డాక్టరు నితిన్‌చంద్ర, డాక్టరు ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.



# భూసమస్యలపై వచ్చిన ఫిర్యాదులను 30 రోజుల్లోగా పరిష్కరిస్తాం

**కోడుమూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న భూముల రిసర్వేలపై వస్తున్న సమస్యల వినతులను 30 రోజుల్లో పరిష్కరిస్తామని కోడుమూరు తాహశీల్దార్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని వర్కూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు రైతులు భారీగా తరలొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభకు సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ సభల్లో ఎలాంటి భూ సమస్యలున్నా వాటిని పరిష్కరిస్తామన్నారు. అలాగే గ్రామ కంఠ భూములపై కూడా రిసర్వే చేస్తామని, ఈ స్థలాలు ఆదీనంలో ఉన్న వాటిపై సర్వే చేసి అనుభవదారులకు రెవెన్యూ రికార్డులో



వ్యవసాయ భూమినా, లేదా వ్యవసాయేతర భూమినా అన్న విషయంపై కూడా సర్వే చేస్తామన్నారు. అంతే గాక చుక్కల భూములపై కూడా రిసర్వేలు చేస్తామని, వీటిని జిల్లా జాయింట్ కలక్టర్ పర్యవేక్షణలో విచారణలు చేసి వాటిని అనుభవదారులకు అప్పగించేందుకు అవసరమయ్యే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలల్లో రిజిస్టర్ అయిన భూములల్లో అన్నదమ్ముల భాగ పరిష్కారం చేసుకోకున్న వాటికి తాము రిసర్వే చేసి వారికి ఆన్‌లైన్‌లో వారి వివరాలను నమోదు చేస్తామన్నారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభల్లో రైతులు 98 మంది వారి భూసమస్యల గురించి వినతులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డివిజన్ డిప్యూటీ రీసర్వే అధికారి కె.వి సుబ్బారెడ్డి, ఆర్ఎస్‌డిటి క్రిష్ణమూర్తి, మండల సర్వేయర్ సునీల్, విఆర్వోలు ఎల్లప్ప, నారాయణ, షేకన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గ్రామ సర్వేయర్లు రుద్రగౌడ్, స్పందన, బాలక్రిష్ణ, సుహేల్, సుధాకర్, మాదన్న పాల్గొన్నారు.

